
పెబ్బేరులో..


పెబ్బేరు కన్యాకాపరమేశ్వరి ఆలయంలో చిన్నారుల నృత్యాలు


సూగూరులో వినాయకుని పూజలు నిర్వహిస్తున్న యువకులు


వనపర్తి కడుకుంట్ల గ్రామంలో..


ఆత్మకూర్‌లో నిమజ్జనానికి తరలిన గణనాథుడి వద్ద భక్తుల కోలాటం


ఆత్మకూర్‌లో నిమజ్జనానికి తరలిన గణనాథుడు, భక్తుల నృత్యాలు

# గణేశ్ మహరాజ్‌కి జై..

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలో రెండో రోజు వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలకేంద్రాలు, గ్రామాలు లంబోదరుడికి ప్రత్యేక పూజలు సాగుతున్నాయి. ఆయా మండపాల్లో అన్నదానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆత్మకూర్‌లో కేశవనగర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. కోలాటం, కళాకారుల డప్పుల వాయిద్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## క్లుప్తంగా

### సతీష్‌యాదవ్‌కు సన్మానం

కొత్తకోట రూరల్: డాక్టరేట్ గ్రహీత, గిడుగు రామ్మూర్తి అవార్డు పొందిన అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్‌యాదవ్‌ను యాదవ సంఘం సభ్యులు సన్మానించారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్, విజయవాడలో గిడుగురామ్మూర్తి అవార్డు పొంది జిల్లాకు రావడంతో సంఘంనేతలు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సత్యంయాదవ్, జి.రాములుయాదవ్, ఎం.బాలకొండయ్య, టి.మన్యంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### పీహెచ్‌సీలో కంటి పరీక్షలు

పాన్‌గల్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. వివిధ గ్రామాల నుంచి కంటి పరీక్షలకు వచ్చిన వారికి ఆప్తాలమిస్టు రఘునందన్ పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేశారు. 18 మందికి శస్త్ర చికిత్సలకు జిల్లాస్పత్రికి సిఫార్సు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

### తహసీల్దార్ కార్యాలయ భవనం నిర్మించండి



వీపనగండ్ల: మండల వ్యవస్థ ఏర్పాటు అయినప్పటి నాటి నుంచి తహసీల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడం బాధాకరమని రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్‌రాచాల యుగేంధర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి జూపల్లి మండల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీపీ గౌడ్, దేవరశివ, యుగేంధర్, రాఘవేందర్, కృష్ణప్రసాద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

### పురపాలికకు రెండుఆటోలు

అమరచింత: మున్సిపాలిటీకి రెండు కొత్త చెత్తసేకరణ ఆటోలు మంజూరు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ తెలిపారు. శుక్రవారం ఆటో తాళాలను షోరూం యజమాని ద్వారా అందుకున్నామన్నారు. ఆటోలు మంజూరు కావడం హర్షణీయమని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ తెలిపారు.

### దేశాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్లాలి

వనపర్తిటౌన్: అంతరిక్ష విజ్ఞానంలో భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్ అన్నారు. ఇస్రో నిర్వహించిన పోటీపరీక్షల్లో వనపర్తికి చెందిన సుధీర్ 51వ, ర్యాంక్ సాధించాడు. దీంతో శుక్రవారం సాహితీవేత్తలు సుధీర్‌కుమార్‌ను తన నివాసం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బైరోజు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### విద్యాశాఖ కార్యక్రమాలు నిర్వహించాలి

వనపర్తిటౌన్: విద్యాశాఖ నిర్వహించే ప్రతీ కార్యక్రమాన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిర్వహించాలని ఎంఈఓ మద్దిలేటి పేర్కొన్నారు. ఈ మేరకు ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్తలు కేతూరి శేఖర్, బి.ప్రతాపరెడ్డి, ఏపీవో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

### నూతన కమిటీకి సన్మానం

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి గ్రామంలో దివ్యాంగుల కమిటీ అధ్యక్షుడిగా రవిని నియమించినట్లు సంఘం మండల అధ్యక్షుడు తెలిపారు. ఈ మేరకు రవిని పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భీమన్ననాయుడు, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, శాంతన్న తదితరులు ఉన్నారు.

### చాకల్‌పల్లి వాసికి చెన్నైలో సన్మానం



గోపాల్‌పేట: మండలంలోని చాకల్‌పల్లి గ్రామానికి చెందిన పోతుల వెంకటేశ్వర్‌రెడ్డిని మద్రాసు విశ్వవిద్యాలయంలో ఘనంగా సన్మానించారు. మెరీనా ఆవరణలో నిర్వహించిన భువనచంద్ర సాహితీ సాగరం సృజనాత్మక హరివిల్లు అనే అంశంపై అంతర్జాతీయ సదస్సులో వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని భువనచంద్ర సినీ గీతాలు–వైభవంపై సన్మానించారు. కార్యక్రమంలో విస్తాలిశంకర్‌రావు పాల్గొన్నారు.

# పగటి వెలుగులు.. పంచాయతీలకు నష్టాలు

- వీధిలైట్లకు ఆన్‌ఆఫ్ స్విచ్‌లు లేక ఇబ్బందులు
- భారంగా విద్యుత్ బిల్లులు


పాన్‌గల్‌లో పగలే వెలుగుతున్న వీధి దీపం


పాన్‌గల్ విద్యుత్ సబ్‌స్టేషన్

పాన్‌గల్: పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని వివిధ గ్రామాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. చాలాచోట్ల ఆన్‌ఆఫ్ స్విచ్ ఆఫ్ ఏర్పాటు చేసినా వాటిని ఉపయోగించడం లేదు. ఫలితంగా స్విచ్‌లు పనికిరాకుండా పోవడంతో పాటు విద్యుత్ వృథా అవుతోంది. సంబంధిత సిబ్బంది ఆలసత్వం కారణంగా పంచాయతీలకు బిల్లులు అధికంగా వస్తున్నాయి. గ్రామాల్లో వివిధ పనులు చేయడానికి నిధుల్లేక కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ వృథాపై మాత్రం దృష్టి సారించడం లేదు. మీటర్లు వినియోగించి పగలు బంద్ చేస్తే బిల్లు భారం తగ్గుతుంది.

**నెలకు రూ.7.50 లక్షలు..**

మండలంలోని 28 గ్రామ పంచాయతీలున్నాయి. అన్ని గ్రామాలకు కలిపి నెలకు విద్యుత్ బాఇల్లులు రూ.7.50 లక్షల వరకు బిల్లులు వస్తున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. వాటిని ప్రభుత్వం ట్రాన్స్‌కోకు చెల్లిస్తోంది. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసే సమయంలో కరెంటు బిల్లులు మినహాయించుకుంటుంది. బిల్లుల భారం తగ్గించుకుంటే ఆ నిధులను గ్రామాల్లో వేరే పనులకు వినియోగించే అవకాశం కలుగుతుంది. కార్యదర్శులు వీటిపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామ పంచాయతీల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. వాటిని బంద్‌చేసే వారు కరవయ్యారు. వీధి దీపాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను పగటిపూట బంద్ చేయడం లేదు.

**మండలాల వారీగా విద్యుత్ బిల్లుల బకాయిలు ఇలా..**

| మండలం | జీపీలు | ప్రతి నెల బిల్లు | పెండింగ్ బిల్లులు |
|---|---|---|---|
| పాన్‌గల్ | 28 | రూ.7.50 లక్షలు | రూ. 2 కోట్ల వరకు |
| చిన్నంబావి | 17 | రూ.4 లక్షలు | రూ. 1.5 కోట్లు |
| వీపనగండ్ల | 14 | రూ. 2 లక్షలు | రూ. 13 లక్షలు |

**పంచాయతీలదే బాధ్యత..**

గ్రామాల్లో వీధిదీపాల నియంత్రణ బాధ్యత పంచాయతీదేనని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. వీధి దీపాలు నిరంతరం వెలగకుండా వీధి దీపాలకు థర్డ్ వైర్ ఏర్పాటు చేసుకోవాలని, దీంతోపాటు ఆన్‌ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేసుకొని వాటిని బంద్ చేయడం పంచాయతీల బాధ్యత అని, ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు తెలిపినట్లు విద్యుత్ అధికారులు పేర్కొన్నారు.

### విద్యుత్ వృథాను అరికట్టాలి



వీధి దీపాలు పగటిపూట నిరంతరం వెలుగుతూ విద్యుత్ వృథా అవడంతో పాటు పంచాయతీలకు అదనపు బిల్లులు వస్తాయి. ఈ విషయంలో అధికారులు స్పందించి వీధి దీపాలు పగలు వెలగకుండా ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసుకొని వాటి నియంత్రణ బాధ్యత సక్రమంగా చూసుకుంటే విద్యుత్ వృథాను అరికట్టవచ్చు.

– ఆదామ్‌రాజు, రిటైర్డు ఆర్మీ జవాన్, పాన్‌గల్

### అధికారులు దృష్టి సారించాలి



గ్రామ పంచాయతీల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూ విద్యుత్ వృథావుతున్న విషయంపై అధికారులు దృష్టి సారించాలి. నిరంతరం వెలుగుతున్న వీధి దీపాల నియంత్రణపై దృష్టి సారించి సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటూ పంచాయతీలపై భారం పడకుండా చూడాలి.

– బాల్యానాయక్, సీపీఎం మండల కార్యదర్శి, తెల్లరాళ్లపల్లితండా

### సమీక్షించి సరిచేస్తాం



గ్రామాల్లో వీధి దీపాలు పగలు వెలిగే విషయంపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటాం. ఆన్‌ఆఫ్ మీటర్లు ఏర్పాటు చేసి పగటిపూట వెలగకుండా చూస్తాం. బిల్లులు అధికంగా వస్తే పంచాయతీలకే నష్టం అభివృద్ధి పనుల నిధులకు ఇబ్బంది ఏర్పడుతుంది.

– గోవింద్‌రావు, ఎంపీడీఓ, పాన్‌గల్

# చెత్త పారబోస్తే రూ.10 వేలు జరిమాన


ఆత్మకూరులో మాట్లాడుతున్న కమిషనర్ శశిధర్


అమరచింత కమిషనర్ పారిశుద్ధ్యం పరిశీలన

ఆత్మకూర్: చెత్తను ఆరుబయట పారబోస్తే రూ.10 వేలు జరిమానాలు విధిస్తామని మున్సిపల్ కమిషనర్ శశిధర్ అన్నారు. శుక్రవారం పురపాలికలో వార్డుల్లో అధికారులు, కార్మికులతో కలసి 100 రోజుల ప్రణాళిక, డ్రైడే ఫ్రైడేలో పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డుల అధికారులు రూపీస్‌రెడ్డి, అనూష, మోహన్ ఉన్నారు.

**స్వచ్ఛతతోనే ఆరోగ్య జీవితం**

అమరచింత: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగరాజు అన్నారు. ఫ్రైడే..డ్రైడేలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షపునీరు నిల్వ ఉన్న రహదారులపై దోమలు నివారణకోసం మందులను పిచికారీ చేశారు. కార్యక్రమంలో మేనేజర్ యూసుఫ్, పాల్గొన్నారు.

వనపర్తిటౌన్: వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల కార్యాచరణ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం జిల్లాకేంద్రంలో డ్రైడే–ఫ్రైడే నిర్వహించారు. ఈ మేరకు ఆయావార్డుల్లో 100 రోజుల కార్యచరణ నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి వ్యర్థాల విభజన, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్‌రెడ్డి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తే అంటు వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నాయని వైద్యసిబ్బంది అన్నివేళలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీఓ శ్రీనివాసారావు అన్నారు. ఫ్రైడే డ్రైడే సందర్భంగా పుల్గర్‌చర్ల గ్రామంలో ఆయన పంచాయితీ అధికారులకు పారిశుధ్య పనులపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పట్టణ సమస్యలు పరిష్కరించాలి

వనపర్తి రూరల్: సీపీఎం ఆధ్వర్యంలో పట్టణ స మస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పట్టణ కార్యదర్శి పరమేశ్వరాచారి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జబ్బార్ పాల్గొని మరికుంట దగ్గర చెరువు అలుగును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పలు కాలనీలను పరిశీలించి సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, గంధం గట్టయ్య, పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు సన్మానం

వీపనగండ్ల: మండలంలోని వివిధ గ్రామాల ఉన్నత పాఠశాలలకు గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌లతోపాటు స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొంది విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు శుక్రవారం మండలకేంద్రంలో ఎంఈఓ నర్సింహ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు భానుప్రకాష్, శ్రీనివాస్‌రెడ్డి, బషీర్‌అహ్మద్, ఎస్‌ఏగా ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు రాధాకృష్ణ పాల్గొన్నారు.

### అర్హులైన విశ్వబ్రాహ్మణులకు ఇళ్లు కేటాయించాలి


ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పాన్‌గల్: అర్హులైన విశ్వబ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీఓ గోవింద్‌రావుకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇళ్లు లేని పేద విశ్వబ్రాహ్మణులు ఉన్నారన్నారు. ఇళ్లు కేటాయించడంలో వివక్షత చూపకుండా అర్హులను గుర్తించి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా న్యాయం చేస్తామని ఎంపీడీఓ అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరచారి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, బిక్షపతిచారి, సుధాకర్‌చారి పాల్గొన్నారు.

అమరచింత: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు అజయ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జీఎస్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మండల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో శంకర్, ఎస్‌ఈ.శ్యాంసుందర్, ఆర్‌ఎన్.నాగరాజు, సుధాకర్, షేక్‌పాషా, తిరుమల శ్రీను పాల్గొన్నారు.

### కాంగ్రెస్ వినూత్న నిరసన


గాడిదకు వినతిపత్రం అందజేస్తున్న నాయికులు

కొత్తకోట రూరల్: ఎంపీ డీకే అరుణమ్మ దృష్టి కొత్తకోట అభివృద్ధికి పాటు పడాలని కోరుతూ స్థానిక కాంగ్రెస్ నాయకులు వినూత్నంగా గాడిదకు వినతి పత్రం అందజేశారు. మదనాపూర్ రైల్వేస్టేషన్‌లో బెంగళూర్ ఎక్స్‌ప్రెస్, చెన్నై–ఎగ్మోర్ రైళ్లను ఆపాలని, కేంద్రం యూరియా కొరతను వెంటనే పరిష్కరించాలంటూ డీకే అరుణమ్మ డిమాండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, సీనియర్ నాయకులు పి.కృష్ణారెడ్డి, ఎస్‌జె.బోయేజ్, మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, డాక్టర్ పీజే బాబు తదితరులు ఉన్నారు.

# పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా

- మంత్రి జూపల్లి కృష్ణారావు


ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

చిన్నంబావి: సొంత గ్రామానికి రుణం తీర్చుకునేందుకు గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆయన మండలంలోని పెద్దదగడ గ్రామంలో రూ.కోటితో తిరుమలనాథస్వామి ఆలయం, అదేవిధంగా రూ.3కోట్లతో కల్చరల్ ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఇంతవాడిని చేసిన గ్రామానికి ఎంతో చేయాల్సి వుందన్నారు. అదేవిధంగా గ్రామనికి అదనంగా 100 ఇళ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా చిన్నంబావి నుంచి చెల్లపాడు గ్రామం వరకు రూ.30కోట్లతో బీటీ, పెద్దదగడ గ్రామం నుంచి వెలగొండ వరకు డబుల్‌బీటీ, లక్ష్మీపల్లి నుంచి కొప్పునూరుకు రూ.20కోట్లతో బీటీ రోడ్డుకు నిర్మాణానికి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అనంతరం మండలంలోని అయ్యవారిపల్లిలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో రూ.12కుట్టు మిషన్లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో కొత్త కల్యాణ్‌రావు, రామచంద్రరెడ్డి, కృష్ణాప్రసాద్ యాదవ్, సురేందర్ సింగ్, రంజిత్‌కుమార్, తిరుపతయ్య ,ఉడుతల భాస్కర్, వెంకటేష్, రజిని, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ రామస్వామి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం


డీసీసీబీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

వనపర్తి రూరల్: కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పునర్నిర్మించిన జిల్లా సహకార కేంద్రబ్యాంక్ లిమిటెడ్ వనపర్తి బ్రాంచ్‌ను నూతన భవనం కలెక్టర్ ఆదర్శ్‌సురభి, డీసీసీబీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో పాల్గొని 98 లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే పెబ్బేరు, శ్రీరంగాపురం బాధితులకు 57 మందికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు శ్రీనివాస్‌గౌడ్, గాని ప్రమోదినిరెడ్డి, వైస్‌చైర్మన్ విజయవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పీఎం జీవనజ్యోతి సద్వినియోగం చేసుకోవాలి**

వనపర్తి: సాధారణ ప్రజలకు అతితక్కువ ప్రీమియంతో లాభదాయకంగా ఉండే పీఎం జీవనజ్యోతి యోజన, సురక్ష బీమా పాలసీలను బ్యాంకు అకౌంట్ ఉన్న ప్రతిఒక్కరికి బీమా చేయించాలని కలెక్టర్ ఆదర్శ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో బీమా కోసం 2,46,707 మంది ఖాతాదారులు అర్హులుగా కేవలం 49శాతం మాత్రమే బీమా చేశారన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, ఆర్‌బీఐ ఎల్‌డీఓ వి.శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం పి.మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి


ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

వనపర్తి రూరల్: పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని శుక్రవారం పంచాయతీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్స్ యూనియన్ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మరికుంట నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం గేటు ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్యన్ రమేష్ ,కార్యదర్శి మండ్లరాజు పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో వారితో పనులు చేయించుకోని సకాలంలో వేతనాలు ఇవ్వడం లేదని వారు మండిపడ్డారు. వెంటనే పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని కోరారు. ధర్నాలో బొబ్బిలి నిక్సన్, పుష్ప, శ్రీను, దాసు, నాగన్న, ఎల్లస్వామి, హనీఫ్, కార్మికులు పాల్గొన్నారు.

# మంచి నడవడికతోనే సమాజంలో గుర్తింపు


యువతను అభినందిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి: రానున్న కాలమంతా యువకులదేనని యువకులు సంస్కారవంతంగా, బాధ్యతాయుతంగా ఉండాలని ఎస్పీ రావుల అన్నారు. శుక్రవారం రోజు సాయంత్రం రాజీవ్‌చౌరస్తాలో వినాయక నిమజ్జనం శోభాయాత్రను ఎటువంటి శబ్ద కాలుష్యం లేకుండా డీజేలు వినియోగించకుండ శోభాయాత్రను నిర్వహిస్తున్న యువతను గమనించిన ఎస్పీ సంతోషం వ్యక్తం చేస్తూ గణనాథునికి కొబ్బరికాయ సమర్పించి యువతను శాలువాలతో సన్మానించారు. రాజపేట శివారులో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పెట్రోల్ బంక్ నిర్మాణం పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఎస్పీ వెంట ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ సీఐ శ్రీనివాస్, సైట్ ఇంజనీర్ నరేష్, ఏఆర్‌ఎస్‌ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం


వనపర్తిలో బహుమతులు ఇస్తున్న అధికారులు


ఆత్మకూర్‌లో దుస్తులు అందజేసిన దివాకర్‌రావు


ఉద్యాన కళాశాలలో కుర్చీలాటలో విద్యార్థినులు

వనపర్తిటౌన్: హిట్లర్‌ను మెప్పించిన భారతీయ క్రీడాకారుడు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ అని మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారామ్ ప్రకాశ్ అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జాతీయ క్రీడా దినోత్సవం మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కో–ఎడ్ కళాశాలలో, బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రఘునందన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉమా, అధ్యాపకులు రాఘవేంద్ర, ధామ్‌సింగ్, మల్లికార్జున్, యాదగిరి, మాజీ జెడ్పీటీసీ కొమ్ము వెంకటస్వామి, రఘునాథ్‌రెడ్డి, బీజేపీ నాయకుడు రాము, వెంకటేష్, నాగార్జునచారి పాల్గొన్నారు.

అమరచింత: ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగరాజ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ యూసుఫ్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల–మోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వరప్రసాద్‌రావు ఉపాధ్యాయులు డి.రణదీప్, పి.వెంకటస్వామి, గద్వాల కృష్ణ, భగవంతు, వెంకటస్వామి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యాన కళాశాలలో..**

కేంద్ర క్రీడలు, యువజన మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో పెద్ద మందడి మండల పరిధిలోనీ మోజర్ల ఉద్యాన కళాశాలలో ధ్యాన్‌చంద్ జయంతిని ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కె. భాస్కర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ పిడిగెం సైదయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షహనాజ్ పాల్గొన్నారు.

మదనాపురం: జాతీయక్రీడా, తెలుగుభాషా దినోత్సవాన్ని శుక్రవారం జెడ్పీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం మద్దిలేటి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించి క్రీడా రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండా వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, శివయ్య మహేందర్‌గౌడ్, ఈశ్వర్‌లాల్, శివలీల, విజయలక్ష్మి, భారతి, ప్రసాద్, వెంకటేష్‌నాయక్, మధులత తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రామకృష్ణరావు జ్ఞాపకార్థం దివాకర్‌రావు క్రీడాకారులకు ఉచితంగా క్రీడల దుస్తులను అందజేశారు. శుక్రవారం జాతర మైదానంలో 20 మందికి దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఖాదర్, డాక్టర్ సందీప్‌రెడ్డి, అజ్మతుల్లా, జిందేమురళీ, బాలు, సమీనా, వాహేద్, మస్తాన్ పాల్గొన్నారు.